## ఘనంగా స్వయంపరిపాలనాదినోత్సవం



కొడంగల్, నవంబరు 25: మండలంలోని హుస్నేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానపాధ్యాయుడు క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

## పశువుల చికిత్సకోసం ప్రత్యేక క్యాంపు

కొడంగల్, నవంబర్ 25: పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణ, చికిత్సకు గాను పశు వైద్యులు మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్‌లో సోమవారం ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. క్యాంపును మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యుడు ఏడీ డా.నోహ మాట్లాడుతూ గేదెలు, ఆవులకు చికిత్స నిర్వహించినట్లు పేర్కొన్నారు. లింగనిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణను రైతులు సద్వినియోగం చేసుకొని పాడి పశువుల సంతతిని పెంచుకొని పాల ఉత్పత్తితో ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఆడ దూడలే పుట్టే విధంగా కృత్రిమ గర్భధారణ చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత పథకం రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా అన్ని మండల ప్రాథమిక పశువైద్య కేంద్రాలు, ఉపకేంద్రాలకు, గోపాల మిత్రలకు లింగనిర్ధారిత వీర్యకణాలను సరఫరా చేయనున్నట్లు తెలిపారు. పాడి పశువులు ఎదు గుదలకు వచ్చినప్పుడు సరైన సమయంలో దగ్గరలోని కృత్రిమ గర్భదారణ నిపుణులను సంప్రదించి లింగనిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని సూచించారు. పాడి రైతులకు ఇదే చక్కటి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్యాంపు లో రైతులకు పాడి పశువులకు సంబంధించిన మినరల్, మిక్చర్‌తో పాటు మిగతా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా. పర మేశ్, సిబ్బంది వెంకటయ్య, శేఖర్, సూర్యనారాయణ, విజయ్, గోపా ల మిత్రలు రఘురామకృష్ణ, శివ, వెంకటయ్య పాల్గొన్నారు.



పశువుల మందులను పంపిణీ చేస్తున్న ఏడీ నోహ

## మాలల సింహగర్జన వాల్‌పోస్టర్ విడుదల



దోమ,నవంబర్ 25 : మాల మహానాడు ఆధ్వర్యంలో డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు వెంకటేశ్, మండల మాల మహానాడు అధ్యక్షుడు హన్మంతు, మండల ఉపాధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి రాజు, ఆంజనేయులు, నర్సింహులు, నవీన్, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష బిల్వార్చన..



కులకచర్ల, నవంబర్ 25: చివరి కార్తిక సోమవారం సందర్భంగా మండల పరిధిలోని బండ వెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి జంటలు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. దేవాలయ ఈవో సుధాకర్, పూజారి పాండు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్, నవంబర్ 25: కార్తిక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక మహాదేవుని ఆలయంలో భక్తులు దీపాలను వెలిగించి స్వామికి పూజలు నిర్వహించారు.

## తెలుగు వర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య హనుమంతరావు

తెలుగు యూనివర్సిటీ నవంబర్ 25: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లలిత కళా పీఠం, రంగస్థల కళల శాఖలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఆచార్య కోట్ల హనుమంత రావును నూతన రిజిస్ట్రార్‌గా వీసీ ఆచార్య నిత్యానంద రావు నియమించారు. ఈ మేరకు వీసీ సోమవారం తన చాంబర్‌లో నియామకం పత్రాన్ని హనుమంతరావుకు అందజేశారు.

## ముగిసిన అనంతపద్మనాభస్వామి పెద్ద జాతర



వికారాబాద్, నవంబర్ 25: అనంతగిరి పెద్ద జాతర ఉత్సవాలు సోమవారం శ్రీవారి చక్ర స్నానంతో ముగిశాయి. అనంతపద్మనాభస్వామిని భక్తులు పల్లకీలో ఆలయ సమీపంలోని కోనేటి వరకు తీసుకొచ్చారు. కోనేటిలో స్వామివారికి అర్చకులు చక్రస్నానం చేయించారు. ప్రత్యేక పూజలు చేస్తూ స్వామివారిని కొలిచారు. కాగా జాతరకు భక్తుల ద్వారా వచ్చిన చిన్న కోడెలను ఆలయ అధికారులు సోమవారం వేలం వేశారు. ఆరు జతలకు రూ.69,700 ఆలయానికి వచ్చాయి. ధారూరు మండలం కేరెళ్లి, మున్నూరు సోమారం, గోదాంగూడ, నవాబ్ పేట్ గ్రామాలకు చెందిన రైతులు కోడెలను తీసుకున్నారు. జాతరకు సహకరించిన రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, ఎలక్ట్రికల్, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్అండ్‌బీ, అటవీ శాఖ ఆయా శాఖల అధికారులు ఉద్యోగులకు అందరికీ ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఆలయ ఈవో నరేందర్ ధన్యవాదాలు తెలిపారు.

## పరిగి సీఐగా బాధ్యతల స్వీకరణ



కులకచర్ల/పరిగి, నవంబర్ 25 : పరిగి సీఐగా సామ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తాండూరు రూరల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డిని పరిగి సీఐ కార్యాలయానికి బదిలీ చేయడంతో ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టినట్లు ఎస్ఐ సంతోశ్‌కుమార్ తెలిపారు.

## 1007 పాఠశాలలకు ఫెసిలిటేషన్ గ్రాంట్స్ విడుదల

వికారాబాద్, నవంబర్ 25 : వికారాబాద్ జిల్లాలో ఉన్న 1,007 ప్రభుత్వ, స్థానిక సంస్థ ఆదర్శ పాఠశాలల పారిశుధ్య కార్యక్రమాల నిమిత్తమై తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం మూడు నెలలకు గాను రూ.1,68,93,000/- నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ ప్రతీక్‌జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఖాతాల్లో జమ చేశామన్నారు. దీని ద్వారా పాఠశాలల్లోని పరిసర ప్రాంతాలు మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ఉండాల్సిన బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పైన ఉంటుందన్నారు.

## నేడు ఎన్నికల ఓటరు జాబితాపై సమావేశం

ధారూరు, నవంబర్ 25: స్థానిక సంస్థల ఎన్నికల కోసం అసెంబ్లీవారీగా సప్లిమెంటరీ ఓటర్ల లిస్టును తయారు గురించి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11:00లకు సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీవో షఫీఉల్లాఖాన్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. అన్ని పార్టీల నాయకులు సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## పరిశ్రమల వార్షిక సర్వే పోర్టల్‌పై అవగాహన

సిటీబ్యూరో, నవంబర్ 25(నమస్తే తెలంగాణ): కేంద్ర గణాంక కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల వార్షిక సర్వే (ఏఎస్ఐ) సంకలనంపై రెడ్ హిల్స్‌లోని ఫిక్కీ కార్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ పోర్టల్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అజిత్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ శివ పార్వతి రెడ్డి, ఎస్.గురుస్వామి, రమేష్ మెండు పాల్గొన్నారు.

## ఇక నుంచి వారానికి రెండు రోజులు పాఠశాలల తనిఖీ



సరుకులను పరిశీలిస్తున్న పరిగి ఎంపీడీవో కరీమ్

కులకచర్ల/పరిగి, నవంబర్ 25 : ఇక నుంచి పాఠశాలల పరిశీలన వారంలో రెండు రోజులు నిర్వహిస్తామని పరిగి ఎంపీడీవో కరీమ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నస్కల్ ఉన్నత పాఠశాలను పరిశీలించి ఎంఈవోతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేకు వారంలో రెండు రోజులు పాఠశాలలను పరిశీలిస్తామన్నారు. మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. మధ్యాహ్న భోజ నాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాణ్యమైన విద్యను అందించి మంచి ఫలితాలను తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో గోపాల్, ప్రధానో పాధ్యాయులు అంజయ్య, అనిత, శ్రీనివాస్, మధుసూదన్, బాల్‌రాజ్, పంచాయతీ కార్యదర్శి ఫరూఖ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Bhagyalakshmi Komati W/o Komati Krishna, age 32 years, Occ: Business, R/o H.No. 3-2, Ravalpally Village, Kodangal Mandal, Vikarabad Dist. **Applicant / Borrower / Prop.Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థి తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్థిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

The Residential Open Plot admeasuring 300.00 Sq.Yrds., out of Sy.No.261/A4/2 situated at Matoor Village, Doulthabad Mandal, Vikarabad Dist. which is bounded as under : **East:** Open plot of others, **West:** Land Komati Govind, **North:** 25.0" Road, **South:** Land of Komati Govind.

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Tandur కి చెందిన Mohammed Moiez S/o Mohd Moulana, aged 50 years, Occ: Business R/o H.No.8-2-21, near Railway gate, Old Tandur, Tandur, R.R.Dist., **Applicant / Borrower,** Mumtaz W/o Mohammed Molez, aged 45 years, Occ: House hold, R/o H.No.8-2-21, near Railway gate, Old Tandur, Tandur, R.R.Dist., **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్థిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్థిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్థిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**ఆస్థి వివరాలు:** All that the part and parcel of open plot No.14, an extent of 206 Sq.yards, in Sy.No.205, 206/AA, Green city colony, ward no.8 block no.1, situated within the limits of Tandur, Tandur Municipality, R.R.Dist., **హద్దులు : East :** 30 ft. road, **West:** Plot no.25, **North:** Plot no.13, **South:** Plot no.15

**K. CHANDRA MOULI** B.Com., LLB, Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

# అభివృద్ధి చేసేందుకు విజన్ ఉండాలి

- మున్సిపాల్టీల ఏర్పాటును రద్దు చేయాలి
- రూ. 270 కోట్లు రద్దు చేయడం భావ్యం కాదు
- ప్రజల దృష్టి మళ్లించేందుకే కుంటుంబ సర్వే
- ఏం చేశారని సంబురాలు చేస్కుంటరు?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, నవంబర్ 25: రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, అభివృద్ధిని చేసేందుకు ఓ విజన్ ఉండాలని, ఆ విజన్ ఉన్న నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కరూ లేరని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కందుకూరు మండల కేంద్రంలోని సామ నర్సింహారెడ్డి ఫంక్షన్ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి చేయడానికి నాయకులు ఒక విజన్ ఉండాలని అన్నారు. ఎన్నిల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను దృష్టి మళ్లించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుంటుంబ సర్వే నిర్వహిస్తుందని, ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తులు ఎటుపోయాయి? అని ప్రశ్నించారు. కందుకూరు, మహేశ్వరం, చేవేళ్ల మండలాలను మున్సిపాల్టీలుగా ఏర్పాటు చేస్తున్నారని, ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని అన్నారు. మున్సిపాల్టీలను ఏర్పాటు చేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని ఒక వైపు రైతులు భూములు కోల్పోయి ఇబ్బందులు పడతుంటే మరోవైపు ఉపాధి హామీ కూలీలు పని దొరకక అవస్థలు పడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట్ల ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గం అభివృద్ధికి రూ. 270 కోట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను చూస్తే ప్రజల్లో గందరగోళం నెలకొందని పేర్కొన్నారు. 420 ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందన్నారు. ఏం సాధించారని సంబురాలు చేసుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు మాట తప్పినందుకా..? సంబురాలు చేసుకునేది? అని ప్రశ్నించారు. టీఎస్ ఐఐసీ ద్వారా నిధులు తీసుకవచ్చి ఫార్మా సిటీ భూములు కోల్పోయిన గ్రామాలకు రూ.5 కోట్లకు పైగా మంజూరు చేసి అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

### రైతులను ఆదుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు. ఎమ్మెల్యే మండల పరిధిలోని గూడూరు వెళ్తుండగా రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్డుపై ఆరబెట్టారు. విషయాన్ని గమనించిన ఆమె రైతుల వద్దకు వెళ్లి మాట్లాడారు. రోడ్డుపై ఎందుకు ఆర బెట్టారని, కొనుగోలు, దిగుబడి, రైతు బంధు వస్తుందా? అన్న విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులు వారి సమస్యలను సబితా ఇంద్రారెడ్డికి వివరించారు. రైతు బంధు రావడం లేదని, కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయినట్లు రైతులు పలువురు వివరించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, గుయ్యని సామయ్య, డైరెక్టరు పొట్టి ఆనంద్, జంగయ్యలు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి

ఐదేళ్ల బాలికపై అత్యాచారయత్నం..

## నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

యాచారం, నవంబర్25: ఐదేళ్ల బాలికపై అత్యాచారయత్నానికి ఒడిగట్టిన కేసులో ఓ యువకుడికి 20ఏళ్ల జైలుశిక్ష,రూ. 25,000ల జరిమాన విధిస్తూ సోమవారం జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. దీనికి సంబందించి సీఐ నరసింహరావు తెలిపిన కథనం ప్రకారం..రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామానికి చెందిన వరికుప్పల మహేష్ (25) గత మార్చి 13న ఒంటరిగా ఉన్న ఐదేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి తన ఇంటిపైకి తీసుకెళ్లి అత్యాచారానికి యత్నించాడు. బాలిక అరుపులతో ఇంటిపై నుంచి పారిపోయాడు.

విషయం తెలుసుకున్న బాలిక తండ్రి పోలీసులను ఆశ్రయించి మహేష్‌పై ఫిర్యాదు చేశాడు. బాధితుని పిర్యాదు మేరకు పోలీసులు నిందితునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసుపై జిల్లా కోర్టు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టింది. మహేష్ నిందితుడిగా రుజువుకావడంతో సోమవారం అతనికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 25,000 జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు స్పెషల్ సెషన్స్ జడ్జి అరీష తీర్పును వెలువరించింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★ **I, Byagari Venkatamma** D/o Byagari Pentamma, R/o. H.No. 7-39, Thattepally (V), Peddemul (M), Vikarabad Dist, T.S. Before marriage my name is BYGARI VENKATAMMA. After marriage my name has been changed MYATHARI PRANEETHA. I have changed my name from BYGARI VENKATAMMA to **MYATHARI PRANEETHA**.
NT-VAMSHI

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# నిధుల వేటలో.. హెచ్ఎండీఏ

- భారీ ప్రాజెక్టులకు ఆర్థిక వనరులు సమకూర్చుకునే యోచన
- ప్రతిపాదిత ప్రాజెక్టులకు రూ.12 వేల కోట్ల అంచనా వ్యయం

సిటీబ్యూరో, నవంబర్ 25(నమస్తే తెలంగాణ): హెచ్ఎండీఏ ప్రాజెక్టులకు నిధుల కొరత ఏర్పడింది. ప్రాజెక్టులను వేగంగా పట్టా లెక్కించాలంటే ఆర్థిక వనరులు అడ్డు తగులుతున్నాయి. దీంతో హెచ్ఎండీఏ చేపట్టిన కొన్ని భారీ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అధికారులు మల్లాగుల్లాలు పడుతున్నారు. ప్రధానంగా ప్రాజెక్టులను పూర్తి చేయడం కంటే ప్రారంభించడమే గగనంగా మారింది. దీంతో గతమెంతో ఘనంగా ఉన్నా హెచ్ఎండీఏ ఇప్పుడు ఆర్థికంగా చితికిపోయింది. దీంతో నిధులు ఉన్నప్పుడే ప్రాజెక్టులు పూర్తి చేసే పరిస్థితులు వస్తాయని హెచ్ఎండీఏ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

ఏడు జిల్లాల్లో విస్తరించిన హెచ్ఎండీఏకు గడిచిన పదేళ్లలో ఏనాడు నిధుల సమీకరణ, ఆర్థిక వనరులను సమకూర్చుకోవడం సమస్య కాలేదు. కానీ, గడిచిన ఏడాది కాలంగా పరిస్థితులన్నీ తారుమారయ్యాయి. దీంతో చేపట్టిన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయలేని దుస్థితి వచ్చింది.
ప్రభుత్వం నుంచి అరకొర ఆర్థిక సాయంతో, ఆర్థికంగా స్వయం ప్రతిపత్తి సాధించిన హెచ్ఎండీఏ ఇప్పుడు నిధుల కోసం దిక్కులు చూడాల్సిన వస్తోంది. దీంతో హెచ్ఎండీఏ పరిధిలో చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో పాటు సాధారణ పనులను కూడా మొదలు పెట్టే వీల్లేకుండా పోతుంది.

### నిధుల కొరతలో హెచ్ఎండీఏ...

ఇటీవల కాలంలో హెచ్ఎండీఏకు వచ్చే ప్రధాన ఆదాయ మార్గాలైన భవన నిర్మాణ అనుమతులు. వీటి ద్వారా మెజార్టీ రెవెన్యూ సమకూరేది. ప్లానింగ్ విభాగం సేకరించే నిధులకు అదనంగా భూముల వేలం, డెవలప్‌మెంట్ యాక్టివిటీలతో హెచ్ఎండీఏ ఖజానా నిండుకునేది. కానీ, పరిస్థితి తలకిందులైంది. వచ్చే ఆదాయం ఏకంగా 50 శాతానికి తగ్గింది. దీంతో నెలవారీ నిర్వహణ, జీత భత్యాలు మినహా కొత్త ప్రాజెక్టులను చేపట్టాలంటే వెనుకంజ వేస్తున్నారు. ప్రధానంగా ప్రతిపాదిత ప్రాజెక్టులను కూడా పూర్తి స్థాయిలో కార్య రూపంలోకి తీసుకు రాలేకపోతున్నారు.

మైనర్ పనులకు టెండర్లను ఆహ్వానిస్తున్నా.., నిధుల కొరతతో పూర్తి స్థాయిలో పనులు చేపట్టే అవకాశం లేదని హెచ్ఎండీఏ వర్గాలు చెబుతున్నాయి. గ్లోబల్ సిటీగా నగరాన్ని అభివృద్ధి చేసినప్పుడే, హైదరాబాద్ కేంద్రంగా కొత్త పెట్టుబడులు వస్తాయి.

కానీ, ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంగా గుర్తించే స్థాయిలో ఏ ఒక్క ప్రాజెక్టును చేపట్టలేదు. కనీసం శంకుస్థాపన చేసిన రెండు ఎలివేటెడ్ కారిడార్ పనులను కూడా ఇప్పటివరకు పట్టా లెక్కించలేదు.

ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం భూసేకరణతో కలిపి మొత్తం రూ.10 వేల కోట్లు దాటుతుండగా, మరో రూ.2 వేల కోట్లతో ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. దీంతో భారీ స్థాయిలో నిధులు సమకూరితే తప్పా, ప్రాజెక్టులను మొదలుపెట్టే పరిస్థితి లేకుండా పోయింది.

ఇప్పటికీ కొత్వాల్‌గూడ ఎకో పార్క్ పనులు జరుగుతుండగా, మరోవైపు మీరాలం చెరువుపై ప్రతిపాదిత కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కూడా ఇప్పట్లో మొదలయ్యేలా లేదు. దీంతో పాటు ఏరియల్ రోడ్ల నిర్మాణం కూడా పెండింగ్‌లోనే ఉంది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962